జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
బుధవారం 8, జనవరి 2025 పేజీలు 8




## ప్రజా సమస్యలు పరిష్కరించాలి




4లో..

## వెక్కిరిస్తున్న క్రీడా ప్రాంగణాలు..

2లో..




గార్ల, జనవరి 7(ప్రజా జ్యోతి) : గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో యువతను,క్రీడాకారులను ప్రోత్సహిస్తూ.. వారిలోని నైపుణ్యాలను వెలికి తీసి,క్రీడల్లో రాణించేందుకు వీలుగా గత ప్రభుత్వం క్రీడా మైదానాలను ఏర్పాటు చేసింది.నిర్వహణ లోపంతో అవి నిరుపయోగంగా మారుతున్నాయి.



## మురికి కూపం..
# ప్రజలకు శాపం

- తెలంగాణ కాలనీలో అస్తవ్యస్తంగా డ్రైనేజీ
- స్వయంగా మంత్రి హెూదాలో పరిశీలించిన కొండా సురేఖ
- అయినా పరిష్కారం చూపని మున్సిపల్ అధికారులు
- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్న కాలని వాసులు
- సమస్యను పరిష్కరించాలని వేడుకోలు

వరంగల్ సిటీ, జనవరి 7(ప్రజాజ్యోతి): వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 42వ డివిజన్ రంగశాయిపేట పరిధిలోని తెలంగాణ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది.మురుగు నీరు బయటకు వెళ్లే మార్గం లేక నీరంతా వెనకకు వస్తూ ఇండ్లలోకి చేరుకుంటుంది.

2లో..



4లో..

## కబడ్డీ పోటీలలో వర్ధన్నపేట జోన్ విజయభేరి..!

విద్యార్థిని విద్యార్థులను రాష్ట్ర స్థాయి పోటీలలో విజయడంకా మోగిస్తా..
- వర్ధన్నపేట కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు నాగెల్లి రవీందర్

# మురికి కూపం.. ప్రజలకు శాపం..

మొదటి పేజీ తరువాయి

రోడ్ల పైకి మురుగు నీరు చేరి కనీసం నడవడానికి దారి కూడా లేని పరిస్థితి ఏర్పడింది. ఏడాది క్రితం రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్వయంగా కాలనీని పరిశీలించి తక్షణమే డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అయినా కూడా నేటి వరకు అక్కడి సమస్యలు అలాగే ఉండడంతో మంత్రి మాటలను బేఖాతరు చేసినట్టుగా తెలుస్తుంది. కాలనీవాసులు తమ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక మురుగునీటి మధ్య జీవిస్తున్నామని తమ సమస్య ఏళ్ల తరబడి అలాగే ఉందని పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర మంత్రి కొండా సురేఖను కలిసి కాలనీవాసులు గత ఏడాది డిసెంబర్లో వినతి పత్రాన్ని సమర్పించారు. గత ఏడాది డిసెంబర్ 23న వచ్చి అక్కడి సమస్యను పరిశీలించారు. అక్కడి ప్రజలకు డ్రైనేజీ వ్యవస్థ సమస్య తీరుస్తానని హామీ ఇవ్వడమే కాకుండా పక్కనే ఉన్న అపార్ట్మెంట్ నుండి కిందికి బైపాస్ రోడ్డుకు కలిసే విధంగా మోరి నిర్మించాలని ఆదేశాలు జారీ చేశారు. ఒకవేళ అపార్ట్మెంట్ వాళ్లు ఒప్పుకోకపోతే వారి యొక్క ఆక్యుపేషన్ సర్టిఫికెట్( ఓసి) ఇవ్వద్దని అధికారులకు చెప్పారు. ఇప్పటికీ ఏడాది కావస్తున్నా ఆ సమస్య అలాగే ఉంది. మోరీల్లో మురుగునీరు పేరుకుపోయి పక్కనే ఉన్నటువంటి గృహాల్లోకి వెళ్లడమే కాకుండా గృహవాసులు తమ ఇండ్లలోకి వెళ్లకుండా




రోడ్డుమీదనే మురుగునీరు నిలవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురుగునీరు బోరు బావిలోకి వెళ్లి గృహ అవసరాలకు వాడుకోలేని విధంగా తయారయింది. దీంతో కొందరు గృహవాసులయితే తమ ఇండ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లడమే కాకుండా తమ ఇండ్లను అమ్ముతున్నట్లు ఇంటిముందు బోర్డులు పెట్టడం కనిపిస్తుంది. ఈ కాలనీలో ప్లాట్లు చేసి విక్రయించినటువంటి వారు మాస్టర్ ప్లాన్ ప్రకారం మురుగు నీరు ఎటు వెళ్లాలో ఉన్నా కూడా పట్టించుకోకపోవడం వల్ల ఈ సమస్య ఉత్పన్నమైనట్లు గృహవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్క తెలంగాణ కాలనీయే కాకుండా రంగశాయిపేట వాటర్ ట్యాంకు, సగర వీధి, పెరిక వాడ, హరిజనవాడకు చెందిన మురుగు నీరు కూడా ఇటువైపే రావడం వల్ల ఇక్కడ నీరు నిలిచి తీవ్ర దుర్గంధ భరితమైన పరిస్థితి ఏర్పడింది. ఇక వర్షాకాలం వస్తే ఇంకా పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని కాలనీవాసులు చెబుతున్నారు. వేల



రూపాయల ఇంటి పన్నులు వసూలు చేస్తున్న మున్సిపల్ అధికారులు కాలనీలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో విఫలం అయ్యారని వాపోయారు. ఇప్పటికైనా మంత్రి కొండా సురేఖ ఇచ్చిన హామీని నిలబెట్టేందుకు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణ చర్యలు తీసుకోవాలని గృహ వాసులు కోరుతున్నారు.



## వెక్కిరిస్తున్న క్రీడా ప్రాంగణాలు..

మొదటి పేజీ తరువాయి

బోర్డులు తగిలించిన కనీస సౌకర్యాలు,శిక్షణ ఇచ్చేందుకు శిక్షకుల ఏర్పాటు వంటివి లేకపోవడంతో క్రీడా మైదానాలు నిరుపయోగంగా మారాయి.కొన్ని క్రీడా మైదానాల్లో రెండు పోల్స్,ఎక్సర్సైజ్ బార్లను ఏర్పాటు చేసి వదిలేశారు.అటలు ఆడే పరిస్థితి లేదు. చాలా ప్రాంగణాలు చెట్లు,పిచ్చిమొక్కలతో అధ్వానంగా ఉన్నాయి కొన్ని ప్రాంగణాలు అయ్యితే చెరువు లో క్రీడా ప్రాంగణ బోర్డులు ఏర్పాటు చేశారు.క్రీడా మైదానాల నిర్వహణను పట్టించుకోకపోవడంతో అలంకారంగా మారాయి.క్రీడా మైదానాలకు కేటాయించిన ధనం వృధా అయిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### వసతుల్లేవ్.. క్రీడా సామాగ్రి జాడేల్లేవ్..!?

క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు చదును పేరుతో దోజర్లతో నాలుగుసార్లు అటూ ఇటూ తిప్పి,పెద్ద పెద్ద బోర్డులు మాత్రమే తగిలించారు.కానీ క్రీడా ప్రాంగణాలో అవసరమైన క్రీడా సామాగ్రి,వసతులు కల్పించలేదన్న వాదనలో స్తున్నాయి.క్రీడా ప్రాంగణాల చుట్టూ వేప,గుల్మార్,కానుగ,చింతతో పాటు పలురకాల నీడనిచ్చే మొక్కలు నాటాలి. వాటిని ఎక్కడా నాటలేదు.కొన్ని చోట్ల నాటినా సంరక్షణ లేక ఎండిపోయాయి.కొన్నింటిని పశువులు మేయడం గ్రౌండ్లన్నీ కళా విహీనమయ్యాయి.కొన్ని క్రీడా ప్రాంగణాల్లో క్రీడాకారులు అటువైపు కన్నెత్తి చూడని పరిస్థితి ఉంది.అరకొర ఏర్పట్లతోనే పలుచోట్ల బిల్లులు చెల్లించినట్లు చర్చించుకుంటున్నారు.

## ఇసుక సొసైటీలపై గిరిజనేతరులు పెత్తనంతో గిరిజనుల మధ్యలో చిచ్చు

**గిరిజనేతరుల పైకఠిన చర్యలు తీసుకోవాలి**

**ఆదివాసి ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మంగపేట మండల అధ్యక్షుడు పోలేబోయిన ఆదినారాయణ**

**మంగపేట, జనవరి 07(ప్రజా జ్యోతి ):**ములుగు ఏజెన్సీలో గిరిజన ఇసుక సొసైటీలపై పెత్తనం చేయడానికి గిరిజనుల మధ్యలో గొడవలు సృష్టిస్తున్నారు పేరుకు ఆదివాసి గిరిజన సొసైటీలు కానీ పెత్తనం మొత్తం గిరిజనేతరులదె రైజింగ్ కాంట్రాక్టర్ లు కూడా గిరిజనేతరుల కనుసైగలో పనిచేస్తున్నారు కానీ ట్రైబల్ సొసైటీ అధ్యక్షులు కార్యదర్శులు సభ్యులకు అ ఊరుకు ఇవ్వాల్సిన డబ్బులు కూడా రైజింగ్ కాంట్రాక్టర్లు ఇవ్వకుండా రాజకీయ అండతో పలుకుబడితో గిరిజనేతరులు అడ్డుకుంటున్నారు గిరిజన ప్రాంత ఖనిజ సంపాదను అక్రమంగా దొసుకుంటూ అమాయక ఆదివాసి గిరిజనులకు మాయ మాటలు చెప్పి ఎవరైతే ఇబ్బందులు పెడుతున్నారా వారిపై కట్టిన చర్యలు తీసుకోవాలి లేని యెడల మా గిరిజన సొసైటీలకు ఆదివాసి ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆదివాసి ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మండల అధ్యక్షుడు పోలేబోయిన ఆదినారాయణ అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి తాటి నాగరాజు మరియు ప్రజా సంఘాల నాయకులు తోలేం నరసింహారావు పోదెం నాగేష్ అన్నెబోయిన సమ్మయ్య నల్లబోయిన లక్ష్మణ్ రావు తోలేం సుధాకర్ కొమరం రవి మారబోయిన గోవర్ధన్ పిట్టల సారయ్య తదితరులు పాల్గొన్నారు.



# గొల్ల కురుమలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**జీఎంపీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ**

**తొర్రూరు, జనవరి 7 ( ప్రజా జ్యోతి )**

గొల్ల కురుమలు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ఆర్థికంగా రాజకీయంగా అన్ని రంగాలలో గొల్ల కురుమలు ముందుండాలని జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ అన్నారు. మంగళవారం తొర్రూర్ మండల కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో సంఘం మండల గౌరవ అధ్యక్షులు బొమ్మనబోయిన వెంకన్న అధ్యక్షతన గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం (జీఎంపీఎస్) 2025 నూతన సంవత్సర క్యాలెండర్ను ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పయ్యావుల మల్లయ్య, బొల్లం అశోక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమలను విస్మరించకుండా ప్రోత్సాహం అందిస్తూ గొల్ల కురుమలు ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పడాలని వారు కోరారు. గొల్ల కురుమలు ఉద్యోగ, వ్యాపార రంగాలతోపాటు రాజకీయంగా కూడా చాలా వెనుకబడి ఉన్నారని... రానున్న రోజుల్లో గొల్ల కురుమలు అన్ని రంగాలతో పాటు రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఎన్నికల ముందు ప్రభుత్వం గొల్ల కురుమలకు రెండు లక్షల రూపాయలతో గొర్రెల పంపిణీ చేస్తానని హామీ ఇచ్చింది ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదని ఆ హామీని వెంటనే అమలు చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. గొర్రెలు మేకలకు నట్టల మందులు మరియు పశువైద్యశాలలకు సరిపోను మందుల కోసం ప్రభుత్వం నిధులు పూర్తిస్థాయిలో కేటాయించాలని వారు ఈ సందర్భంగా కోరారు 50 సంవత్సరాల నిండిన గొల్ల కురుమలకు ప్రభుత్వం నుండి 5వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామ్ ఫైనాన్స్ మేనేజర్ నరసయ్య, సీనియర్ అడ్వకేట్ బొల్లం వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి ఎద్దు ఐలయ్య, చేను రామకృష్ణ ,సర్వి నాగరాజు ,బసనబోయిన మహేష్, వల్లపు అశోక్, జమ్ముల శ్రీను, బొల్లు మురళి,బొమ్మరబోయిన రాజేష్, గజ్జి యాకయ్య, నాగలబోయిన అశోక్, సూరిబాబు, కుమార్, నూకల మని , చందు మల్లయ్య, సర్వీ రవి తదితరులు పాల్గొన్నారు.



# వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని కేంద్ర మంత్రిని ఆహ్వానించిన అధికారులు







**భీమదేవరపల్లి జనవరి 7 ప్రజా జ్యోతి....**
తెలంగాణలో ప్రసిద్ధి చెందిన మండలంలోని కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని పార్లమెంట్ సభ్యులు కేంద్ర మంత్రి బండి సంజయ్ ని దేవాలయ కార్యనిర్వాణాధికారి పి కిషన్ రావు, అర్చక బృందం వెళ్లి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసి ఆహ్వానించారు. ఈనెల 10 నుండి జరుగు బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశానుసారం శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం గ్రామం కొత్తకొండ ఆహ్వాన పత్రికను కరీంనగర్ లోక సభ సభ్యులు, కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ గృహమునందు వారి ధర్మపత్ని అపర్ణ కి ఇవ్వడం జరిగింది . అదేవిధంగా సచివాలయం లో ముఖ్యమంత్రి ఓ ఎస్ డి వేముల శ్రీనివాస్ నీ , ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ ఐఏఎస్ లను కలిసి సంక్రాంతికి జరిగే బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ను అందజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వాహణాధికారి పి. కిషన్ రావు తో పాటు ప్రధాన అర్చకులు కంచనపల్లి రాజయ్య ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు,వినయ్ శర్మ ,తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లాపూర్ లో ముఖ్యమంత్రి కి క్షీరాభిశేకం

**హసన్ పర్తి,జనవరి-07(ప్రజాజ్యోతి):**



హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు మరియు మండల కిసాన్ సెల్ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఈరోజు ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజా ప్రభుత్వంలో రెండు లక్షల లోపు రుణమాఫీ మరియు సన్న వడ్లకు బోనస్ ఇవ్వడం జరిగింది. మరియు రైతు భరోసా కు 12000 రూపాయలు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా (రైతు కూలీ) 12000 రూపాయలు. కొత్త రేషన్ కార్డులు ఈ మూడు పథకాలు అమలు పరచినందున రైతులు సీఎం రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్లాపూర్ కిసాన్ సెల్ అధ్యక్షుడు బొద్దిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ,ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు భాష బోయిన కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**భీమదేవరపల్లి జనవరి 7 ప్రజా జ్యోతి....**
మండలంలోని ముల్కనూర్ ఆదర్శ పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరానికి గాను దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.మండలంలోని ఆదర్శ పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరానికి గాను 2025- 26 లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. మోడల్ స్కూల్ లో ఆరవ(6) తరగతి (100 సీట్లు), ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఎర్పడబోయె ఖాళీలను భర్తీ చేయడానికి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొగలరు. ఆరవ తరగతి, 7 నుండి 10వ తరగతి అడ్మిషన్ కోసం ఆన్లైన్ లో దరఖాస్తు చేయుటకు చివరి తేదీ 28-02-2025. భీమదేవరపల్లి మండలానికి చెందిన విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వబడును. ఓ సి విద్యార్థులు 200 రూపాయలు అడ్మిషన్ ఫీ , బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 125 రూపాయలు అడ్మిషన్ ఫీజు ఆన్ లైన్ ద్వారా కట్టవలసి ఉంటుంది. ప్రవేశ పరీక్ష తేది 13-04-25, మరిన్ని వివరాలకు మోడల్ స్కూల్ లో సంప్రదించగలరు.

# సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

## యుఎస్ఎఫ్ఐ నాయకులు వినతి పత్రం

**మరిపెడ,జనవరి07(ప్రజాజ్యోతి)**
మరిపెడ మండల వ్యాప్తంగా యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో సర్వే నిర్వహించడం జరిగిందని యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి పెద్ద బోయిన వీరబాబు అన్నారు.సర్వే నిర్వహించిన అనంతరం మండల వ్యాప్తంగా ఉన్నటువంటి పాఠశాలలో ఉపాధ్యాయులు సమయపాలన పాటించకుండా ప్రతిరోజు ఉదయం గంటన్నర పాటు లేటుగా ఉపాధ్యాయులు పాఠశాలకు వస్తున్నారు..సాయంత్రం గంటన్నర పాటు ముందుగా వెళుతున్నారు అని, లోకల్ లో ఉన్నటువంటి ఉపాధ్యాయులు సొంత పనులకు చేసుకుంటున్నారు అని అన్నారు. విద్యార్థులు విద్యకు దూరమయ్యే అవకాశం ఉందని ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కోసం కృషి చేయాలని యు ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో మరిపెడ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంఈఓ ఆఫీస్ లో ఎంఈఓ అనితాదేవికి వివిధ ప్రభుత్వ పాఠశాలలో సమయపాలన పాటించని ఉపాధ్యాయుల పేర్లను వారికి వివరించడం జరిగింది.మరిపెడ మండలంలో ఒక పాఠశాల ఉపాధ్యాయుడు ఉదయం లేటుగా రావడం వల్ల విద్యార్థులు గేటు దూకి స్కూల్ ఆవరణలోకి ప్రవేశించిన సందర్భంలో అక్కడికి యుఎస్ఎఫ్ఐ నాయకులు వెళ్లి విద్యార్థులని గేటు ఎందుకు దూకారు అని అడిగితే మా సారు రాలేదు లేటుగా వస్తారు. అందుకోసమే గేటు దూకాం అని విద్యార్థులు వివరణ ఇచ్చారు. పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందినటువంటి విద్యార్థులు మాత్రమే ప్రభుత్వ పాఠశాలలో అభ్యసిస్తారు విద్యార్థులకు ఎలాంటి నష్టం జరిగిన పాఠశాల ఉపాధ్యాయులుబాధ్యత వహించాలని అన్నారు.విద్యాశాఖ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని యుఎస్ఎఫ్ఐ అన్నారు. ఇలాంటి మళ్ళీ పునరత్వం అయితే ఆ పాఠశాల ముందు ధర్నాలు నిర్వహిస్తామని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ మరిపెడ మండల నాయకులు యశ్వంత్,సందీప్ కుమార్, సన్నీ,అనిల్, కిరణ్,మోహన్,అఖిలేష్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.




# నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

**హసన్ పర్తి,జనవరి-07(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి మండలంలోని ఎల్లాపూర్ గ్రామ పరిధిలో ఇండస్ట్రియల్ ఫీడర్ వినియోగదారులకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏడీ అశోక్ తెలిపారు. విద్యుత్ పనుల కారణం గా విద్యుత్తు నిలిపి వేయడం జరుగుతుంది కావున వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని ఏడీఇ అశోక్ తెలిపారు.

# వివేకానంద జయంతి కోటగుళ్లలో స్వచ్ఛభారత్

**గణపురం (ప్రజాజ్యోతి జనవరి 07** వివేకానందుని జయంతిని పురస్కరించుకుని అఖిలభారత విద్యార్థి పరిషత్ గణపురం మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కాకతీయుల కలక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో మంగళవారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో మోడల్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంధం సాంబరాజుమాట్లాడుతూ వివేకానందుని ఆశయ సాధన కోసం హిందూ ధర్మ రక్షణ కోసం స్వచ్ఛ దేవాలయం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. యువకులు ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రత ఉంచుకోవాలని ఆరోగ్యంగా ఉండాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు



# ముఖ్యమంత్రి కి పాలాభిషేకం

## ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా

**హసన్ పర్తి,జనవరి-07(ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలోనే రైతుల కష్టాలు దూరమై,సుఖ సంతోషాలతో ఉంటారని హసన్ పర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం హసన్ పర్తి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసాను అమలు చేస్తుందని తెలిపారు. రైతులకు 2 లక్షల రుణమాఫీ,రైతులకు ప్రతి సంవత్సరం ఎకరానికి 12వేలు రైతు భరోసా,రైతులు పండించిన సన్నరకం వడ్లకు రూ.500/-బోనస్ ఇవ్వడం సంతోషదాయకం అని తెలిపారు. రైతుకు అండగా చేదోడు వాదోడుగా ఉండి రైతులను ఆదుకునే దిశగా పాలన చేస్తున్న రేవంత్ రెడ్డికి హసన్ పర్తి మండల కాంగ్రెస్ పార్టీ, రైతుల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మార్కెట్ వైస్ చైర్మన్ తంగేళ్లపల్లి తిరుపతి,కాంగ్రెస్ నాయకులు పింగిలి వెంకట్ రెడ్డి, కనపర్తి కిరణ్, వీసం సురేందర్ రెడ్డి,బల్నుకూరి శ్రీనివాస్, తాళ్లపెల్లి రమేష్, మేకల ఆనంద్,పెద్దమ్మ నర్సింహరాములు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి మాజీ ఎంపీ రమేశ్ బిదురి పై చర్యలు తీసుకోవాలి. -తాళ్ళపల్లి కృష్ణ గౌడ్

**గార్ల,జనవరి 07 (ప్రజా జ్యోతి)**



కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు పార్లమెంటు సభ్యులు ప్రియాంక గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి మాజీ ఎంపీ రమేశ్ బిదురి పై చర్యలు తీసుకోవాలని గార్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు తాళ్లపల్లి కృష్ణ గౌడ్ డిమాండ్ చేశారు, స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశం లో మాజీ ఎంపీపీ మాలోత్ వెంకట్ లాల్ జాతీయ శ్రీ శక్తి అవార్డు గ్రహీత శంషాద్ బేగం మాజీ జెడ్పిటిసి శ్రీమతి జాటోత్ ఝాన్సీ లక్ష్మీబాయి మాట్లాడుతూ భారత దేశంలో స్త్రీ ని దేవుడిగా పూజించే సంస్కృతి లో పుట్టి తోటి అక్కచెల్లెళ్ల లాంటి మహిళలపైకాక ఒక జాతీయ నాయకులు పార్లమెంటు సభ్యురాలు అయిన ప్రియాంక గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం బిజెపి వారికే చెందుతుందని ఇలాంటి వ్యాఖ్యలు దేశ ప్రతిష్ఠను దిగజార్చే విధంగా ఉన్నాయని, భవిష్యత్తులో మహిళల పైన ఇలాంటి భాష పదజాలాన్ని వాడితే తగిన శాస్త్రి చేస్తారని వారు హెచ్చరించారు .ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ యాకుబ్ పాషా, భూక్యా బాబులాల్ రిత్విక్ గౌడ్, సర్వేశ్ నాయక్, భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించాలి

**– తహసిల్దార్ ఆఫీస్ ముందు సిపిఎం ధర్నా**

**మరిపెడ,జనవరి07(ప్రజాజ్యోతి)**



మరిపెడ మండలంలో కార్మికులు రైతులు నిరుపేదలు మధ్యతరగతి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిపిఎం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ అల్వాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మరిపెడ తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ధర్నా ను ఉద్దేశించి వీరయ్య మాట్లాడుతూ ఉల్లేపల్లి,వీరారం, తాళ్లవుకల్,గ్రామాల్లో 1992 భూ సీలింగ్ మిగులు భూములు చట్టం కింద దళితులకు పట్టాలిచ్చి నేటికీ వీరారం లో భూములు చూపించలేదు, ఊల్లేపల్లి,తాళ్ళాకల్, గ్రామాల్లో దళితులకు పట్టాలిచ్చారు కానీ భూమి చూపించలేదు పట్టాదారు పాసు పాస్ పుస్తకాలు ఇవ్వకపోవడంతో రైతుబంధు రైతు,బీమా,నేటికీ వారికి రావడం లేదు గత పది సంవత్సరాల నుండి నేటికీ రేషన్ కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు, గుండెపూడి,ఆనేపురం,రాంపురం, చిల్లంచర్ల, విస్సంపల్లి,గ్రామాల్లో ఆర్టీసీ బస్సులు పునరుద్ధించాలని వారు డిమాండ్ చేశారు,తానంచర్ల ఆయకట్టు రిపేరు చేయించాలి ఎస్సారెస్పీ కాలువల్లో వాటర్ ను విడుదల చేయాలి ఊల్లేపల్లి నుండి మన్నెగూడెం హై పవర్ బ్రిడ్జిని వెంటనే నిర్మాణం చేపట్టాలి, బాలి ధర్మారం నుండి అదరసయిపేటకు వెళ్లే ఐ పవర్ బ్రిడ్జిని పునరుద్ధించాలి, గ్రామాలలో అంతర్గత సిసి రోడ్లు వీధిలైట్లు తక్షణమే ఏర్పాటు చేయాలి వితంతు,వికలంగా వృద్ధాప్య పెన్షన్లు తక్షణమే 2000 నుండి 4000 వరకు పెంచి విడుదల చేయాలి, మత్స్యకార,గీత వృత్తి సంఘాలకు 50 సంవత్సరాలకే పెన్షన్ ఇవ్వాలి, దీపం పథకం కింద జీరో కరెంట్ బిల్లును అమలు చేయాలి ప్రభుత్వమే ఇవ్వాలి, గ్యాస్ సబ్సిడీ కింద 500 రూపాయలు ప్రభుత్వమే నేరుగా ఎకౌంట్లో వేయాలి మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో పేదల కట్టుకున్న ఇళ్లకు వెంటనే ఇంటి నెంబర్లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మరిపెడ మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు,రైతు బీమా రైతు బంధు తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బాణాల రాజన్న, జిన్నా లచ్చన్న,బోడపట్ల రాజశేఖర్,నలబోలు లక్ష్మారెడ్డి,కందాల రమేష్,ఎల్లమ్మ, వెంకటమ్మ,నలబూరు లక్ష్మారెడ్డి,షేక్ షరీఫ్,వడ్లకొండ ఉప్పలయ్య,ఓర ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.




## మాకుల వేంకటేశ్వర సన్నిధిలో లక్ష తులసి అర్చన

**మరిపెడ,జనవరి07(ప్రజాజ్యోతి)**

మహావిష్ణువుకు ప్రీతి పాత్రమైన ధనుర్మాసం పురస్కరించుకుని మున్సిపల్ కేంద్రంలోని సుప్రసిద్ధమైన మాకుల శ్రీ వేంకటేశ్వర ఆలయంలో లక్ష తులసి దళాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు నల్లన్ చక్రవర్తుల లక్ష్మి నరసింహా చార్యులు,పఖాల రఘురాం శర్మ ఆధ్వర్యంలో శ్రీ గోదాదేవి రంగనాథులకు ప్రత్యేక పూజలు లక్ష పుష్ప,తులసి అర్చన చేశారు. అనంతరం భక్తులు సామూహిక విష్ణు సహస్ర నామ స్తోత్రం, సౌందర్యలహరి పారాయణం తో పాటు గోవిందా నామాలు, హనుమాన్ చాలీసా పారాయణం చేశారు.కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. నిష్కల్మషమైన మనస్సు తో కొలిచి కోరినంతనే భక్తి మాత్రం చేత స్వామి లో లీనమైన గోదాదేవి నేటి తరానికి మార్గదర్శి గా నిలిచిందని అర్చకులు తెలిపారు.

## ఇరుముడి పేరుతో అయ్యప్ప మాలదారుల దగ్గర డబ్బులు వసూల్ చేస్తున్న ఆలయ కమిటీ....

**వరంగల్ తూర్పు జనవరి 07 ప్రజాజ్యోతి :** వరంగల్ తూర్పు నియోజకవర్గం శివనగర్ 34 డివిజన్ లో ఉన్న శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవస్థానంలో అయ్యప్ప మాలదారులను పీడిస్తున్నారు ఆలయ కమిటీ సభ్యులు..ఇరుముడితో గుడిలోకి రావాలంటే 101/- కట్టాలిసిందేనని ఆలయం కమిటీ సభ్యులు హుకుం జారి చేశారని ఆవేదన చెందుతున్నారు అయ్యప్ప మాలదారులు...సుదూర ప్రాంతాల నుండి శబరిమలకు ట్రైన్లో వెళ్లాల్సిన అయ్యప్ప భక్తులు వరంగల్ లో ట్రెయిన్ లేట్ ఉండడంతో సేద తీరడం కోసం రైల్వే స్టేషన్ కి అతి సమీపంలో ఉన్న శివనగర్ లోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలోకి వెళ్ళగా ముడుపులు చెల్లిస్తేనే ఇరుముడితో గుడిలోకి ప్రవేశం ఉంటుందని ఏకంగా గుడి ఎంట్రెన్స్ లో ఒక్కో అయ్యప్ప స్వామి ఇరుముడి కట్టుకుంటే 101 రూపాయలు అని స్టికర్ అతికయ్యడం చర్చంశనీయంగా మారింది...దేవుడి గుడిలో సేద తీరడానికి కూడా డబ్బులు వసూల్ చేయడం ఏంటని అయ్యప్ప భక్తులతో పాటు స్థానిక ప్రజలు కూడా ఆలయ కమిటీ సభ్యులపైన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.




## కబడ్డీ పోటీలో వర్ధన్నపేట జోన్ విజయబేరి..!



**– విద్యార్థినివిద్యార్థులను రాష్ట్ర స్థాయి పోటీలలో విజయడంకా మోగిస్తా..**

**– వర్దన్నపేట కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు నాగెల్లి రవీందర్**

**సంగెం,(ప్రజాజ్యోతి):**

సంగెం మండల హెడ్ క్వార్టర్ నందు నిర్వహించిన 16సంవత్సరాల బాలబాలికల జిల్లా స్థాయి కబడ్డీ సెలక్షన్ టోర్నమెంట్ నందు వర్దన్నపేటజోన్ ప్రథమ బహుమతి సాధించిదని వర్ధన్నపేట జోన్ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ సాబీర్ అలీ,వర్ధన్నపేట జోన్ కబడ్డీ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ వర్ధన్నపేట మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు నాగేల్లి రవీందర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఆజీస్ ఖాన్ పాల్గొని విజేతలకు బహుమతులు అందచేసారు.వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు రామ్రెడ్డి,జనరల్ సెక్రటరీ మహమ్మద్ అబ్దుల్లా ఖాన్,వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ సభ్యులు మల్లికార్జున్, ముఖర్జీ, నారాయణ,అక్తర్,రవీనా హాసన్,వర్ధన్నపేట మండల్ జనరల్ సెక్రటరీ మహమ్మద్ అక్బర్ రాయపర్తి మండల్ అధ్యక్షులు మచ్చ కుమారస్వామి సంగెం జోన్ అధ్యక్షులు ఏలీయా సంగెం సెక్రటరీ మొయినొద్దీన్ వివిధ మండలాల నుండి విచ్చేసిన అధ్యక్ష కార్యదర్శులు గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్

**రాయపర్తి, జనవరి 7, ప్రజా జ్యోతి.**

రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మంగళవారం రాయపర్తి మండలం పెరికేడ్ గ్రామంలో బి.ఆర్.ఎస్ పార్టీ యూత్ నాయకులు రంగు వేణు తండ్రి రంగు ఎల్లగౌడ్ మంగళవారం అనారోగ్యంతో మరణించగా వారి అంతిమ యాత్రలో పాల్గొని, వారి పార్థివా దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,భాషబోయిన సుధాకర్, స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు బొమ్మెర వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలి

**తాసిల్దార్ కు వినతి పత్రం అందించిన,**

**ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు కర్ర శ్రీనివాస్ రెడ్డి**

**రాయపర్తి, జనవరి 7, ప్రజా జ్యోతి.**



రాయపర్తి మండల భారతీయ జనతా పార్టీ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బూరుగు నవీన్ ఆధ్వర్యంలో రాయపర్తి మండల తహసిల్దార్ కు కామారెడ్డి డిక్లరేషన్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఓబీసీ మోర్చా డిమాండ్స్ ని వినతి పత్ర రూపంలో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కర్ర శ్రీనివాస్ రెడ్డి ఓ.బీ.సీ మోర్చా రాష్ట్ర నాయకులు చిన్నల వాస్ మాట్లాడుతూ కుల గణన, బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా అధికారంలోకి వచ్చిన ఆరు నెలల లోపే బీసీల రిజర్వేషన్లు పెంచుతామని మాట ఇచ్చి మాట తప్పారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఎన్నికల హామీల్లో భాగంగా కామారెడ్డి డిక్లరేషన్ కామారెడ్డి బహిరంగ సభలో ప్రకటించిన విధంగా స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్నా హామీని అమలు చేయాలనీ బ్రిజెపి ఓబిసి మోర్చా డిమాండ్ చేస్తుంది అలాగే ప్రతి సంవత్సరం 20వేల కోట్ల బడ్జెట్ బిసి లకు కేటాయిస్తామన్న హామీ సైతం అమలు కాలేదు గత సంవత్సరం 20 వేల కోట్లు ఈ సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మొత్తం 40 వేల కోట్ల రూపాయలు ఈ బడ్జెట్ సమయంలో ప్రకటించాలని బిజెపి ఓబిసి మోర్చా డిమాండ్ చేస్తుంది. అదేవిధంగా కామారెడ్డి బిసి డిక్లరేషన్ అమలు పరచ్చకుంటే బిజెపి ఓబిసి మోర్చా గ్రామ స్థాయి నుండి ఉద్యమం చేపట్టి బిసి లకు న్యాయం జరిగే వరకు పోరాటం జరుపుతామని తెలియపరుస్తూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రచార కార్యదర్శి వడ్లకొండ రవి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రాపాక ప్రశాంత్, బీజేవైఎం మండల అధ్యక్షులు మంచాల సుమన్ యాదవ్, బీజేవైఎం నాయక.

# టేకుమట్ల బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గా నిమ్మల స్వామి


**టేకుమట్ల జనవరి 07 ప్రజాజ్యోతి న్యూస్**



భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి మరియు మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాలకు మేరకు టేకుమట్ల బిఆర్ఎస్ పార్టీమండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో టేకుమట్ల గ్రామంలో నూతన బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ ని ఎన్నుకున్నారు.టేకుమట్ల గ్రామశాఖ అధ్యక్షుడి గా నిమ్మల స్వామి,ఉపాధ్యక్షులు గా తుమ్మల నాగరాజు, మేకల మొగిలి, ప్రధానకార్యదర్శి మాదారపు ప్రభాకర్, సహాయకార్యదర్శి సరికొమ్ముల ప్రభాకర్, సంయుక్తకార్యదర్శి బూస శ్రీను, కోశాధికారి మాట్ల వెంకటేష్, కార్యవర్గ సభ్యులు తూర్పాటి రాములు,తిప్పనవేని రాజయ్య,శెట్టి మొగిలి, వేమ వీరయ్య,రాం కుమారస్వామి,మచ్చ పోషలు, ముఖ్యసలహాదారుజి ఆకోజు వర్ధచారి, మామిండ్ల ఎల్లస్వామి, బందెల శ్రీనివాస్,మారపెల్లి రాయకొమురు,అభి రాజు,ఈసందర్భంలో నిమ్మల స్వామి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్,ఎంపిటిసి అది సునిత రఘు, మండలఉపాధ్యక్షులు బోడ్డు సదానందం కు అలాగె నా ఎన్నికను ఎకగ్రీవం చేసిన గ్రామ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలకు, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు పింగిలి వెంకటేశ్వర్ల రెడ్డి, పోతనవేన ఐలయ్య, సోషల్ మీడియా కన్వీనర్ దేవేందర్ పటేల్,రెడ్డి రాజుల రాజు,మరియు బీఆర్ఎస్ పార్టి ముఖ్య కార్యకర్తల పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో స్టీమ్ ల్యాబ్ ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





**కొడకండ్ల / జనగామ, జనవరి 07 (ప్రజాజ్యోతి) :**

మండల కేంద్రంలోని టీఎస్ ఆర్ఎస్ జెసి బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో స్మైల్ ఫౌండేషన్ సహకారం షెల్ కంపెనీ ఆర్థిక సహాయంతో ఏర్పాటుచేసిన స్టెమ్ ల్యాబ్ ను ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మంగళవారం ప్రారంభించారు. అనంతరం ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తయారు చేయడంలో స్టెమ్ ల్యాబ్స్ ఎంతో ఆవశ్యకమని తెలిపారు. స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవలు అందించాలని కోరారు. విద్యార్థులకు విద్యతోపాటు నీతి, నిజాయితీలతో పాటు, మన సంస్కృతిని నేర్పించాలని అన్నారు. విద్యార్థులను తీర్చిదిద్దటంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, 600 మంది పిల్లలను చక్కని విద్యా బోధనలతో తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులను అభినందించారు. రాబోయే పరీక్షలలో విద్యార్థులు చక్కని ఉత్తీర్ణత సాధించాలని, పాఠశాలను మరింత అభివృద్ధి చేస్తామని ఆమె అన్నారు. అనంతరం డిఈఓ రమేష్ స్మైల్ ఫౌండేషన్ సేవలను కొనియాడారు. స్టెమ్ ల్యాబ్ ను కొడకండ్ల టిజి ఆర్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేయడం సంతృప్తినిచ్చిందని స్మైల్ ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ కిషోర్ అన్నారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో నెలకొల్పిన హైమాస్ లైట్స్ ని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ శ్రీనివాస్, డిజిసిడిఓ గౌసియా బేగం, సిఎంఓ నరసింహారావు, డిఎస్ఓ ఉపేందర్, ఎంఈఓ కేజియా రాణి, స్మైల్ ఫౌండేషన్ ప్రతినిధులు అజిత్ శ్రవణ్, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్, ఏఎంసీ వైస్ చైర్మన్ ఈరెంటి సాయి కృష్ణ, టీఎస్ ఈజిసి డైరెక్టర్ అందే యాకయ్య, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు రాజేష్ నాయక్, మాజీ సర్పంచ్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# టిపిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంఈఓ



**భీమదేవరపల్లి జనవరి 7 ప్రజా జ్యోతి....** టిపిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించిన మండల విద్యాశాఖ అధికారి సునీత రాణి. మంగళవారం మండల విద్యాశాఖ కార్యాలయంలో టి పి టి ఎఫ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో ఎంఈఓ సునీతరాణితోపాటు టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ రాజేందర్ ,మండల అధ్యక్షులు రామంచ బిక్షపతి, ప్రధాన కార్యదర్శి కొమురయ్య, రమేష్ ,లతోపాటు మండల ఉపాధ్యాయులు, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**దామెర, జనవరి 07 (ప్రజా జ్యోతి):**



మండలంలోని ఊరుగొండ గ్రామానికి చెందిన ఉడుత రాజయ్య ఇటీవల అకాల మరణం చెందాడు. కాగా ముదిరాజ్ నాయకులు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. మృతుని కుమారుడు ఉడుత శ్రీనివాస్ ను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. 50 కిలోల బియ్యం అందించి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పరామర్శించిన వారిలో బండి సతీష్ ముదిరాజ్, చెమ్మల విజయ్ ముదిరాజ్, ఉడుత రాజేష్ ముదిరాజ్, కౌడగాని రంజిత్, నాగులు, ఉడుత కుమార్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మాతృశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గైడ్స్ పంపిణీ

**టేకుమట్ల జనవరి 07 ప్రజాజ్యోతి న్యూస్**

మండలంలోని గరిమిళ్ళపెల్లి హైస్కూల్లో మాతృశ్రీ ఫౌండేషన్ చైర్మన్ దొంతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పదవ తరగతి విద్యార్థులకు గైడ్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు గైడ్స్ పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యా వైద్యం ప్రభుత్వానికి రెండు కండ్ల లాంటివని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్య వైద్యానికి ఇస్తున్న మొదటి ప్రాధాన్యతగా విద్యార్థులందరూ ఉన్నత చదువులు చదివి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి,వైనాల రవీందర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్,బండా శ్రీకాంత్,కత్తి సంపత్,నాంపెల్లి వీరేశం,దసారపు సదానందం, ఆదెపు సంపత్, మద్దెల కుమార్, మాదం కొమరయ్య, తోడేటి కుమార్,సంఘి రవి, కొలుగూరి అనిల్, కోయల చిరంజీవి, వంగ నరేష్,పెరుమండ్ల క్రాంతి గౌడ్, బొల్లపెల్లి శ్రీకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ కార్యాలయంపై దాడిని నిరసిస్తూ రాస్తారోకో

తొర్రూరు, జనవరి 7 ( ప్రజా జ్యోతి )

బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడికి పాల్పడిన కాంగ్రెస్ గుండాలను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం తొర్రూరు లో స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి రాస్తారోకో చేపట్టడం జరిగింది. ఈసందర్భంగా బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి కాంగ్రెస్ గుండాయిజం ఎక్కువయింది అని అధికార మదంతో కాంగ్రెస్ గుండాలు పేట్రేగి పోతున్నారని ఆరోపించారు. బీజేపీ కార్యాలయంపై దాడికి పాల్పడిన గుండాలను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ పై వ్యాఖ్యలు చేసిన బీజేపీ మాజీ ఎంపీ క్షమాపణలు చెప్పారు అని, కాంగ్రెస్ పార్టీకి చెందిన గుండాలు మాత్రం కుసంస్కారంతో బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడులకు పాల్పడడం సిగ్గు చేటు అని, ఈ సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తాటాకు చప్పుళ్ళు బీజేపీ భయపడే ప్రసక్తి లేదని, ఇలాంటి ఎన్నో దాడులను, ప్రతి దాడులను, అక్రమ కేసులు ఎదుర్కొని పోరాడి నిలిచి ఎంతోమంది త్యాగాలు, బలిదానాలు చేసిన చరిత్ర బీజేపీకి ఉందని, బీజేపీ



కార్యకర్తలు తలుచుకుంటే కాంగ్రెస్ పార్టీ నామరూపాల్లేకుండా పోతుంది అని, రేవంత్ రెడ్డి కి చిత్త శుద్ధి ఉంటే వెంటనే దాడి ఘటనలో పాల్గొన్న గుండాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి 15వ వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్, జిల్లా నాయకులు కస్తూరి పులేందర్, బీజేపీ అర్బన్ ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్ బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్, జిల్లా, మండల నాయకులు గడ్డల శేఖర్, గట్ల భరత్, జలగం రవి, నూకల నవీన్, నడిగడ్డ సందీప్, శీలం శ్రీనాథ్, రాజ్ కుమార్, శ్రీనివాస్ చారి, కడెం యాకయ్య, కక్కెర్ల సురేష్, మచ్చ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మర సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

వరంగల్ సిటీ, జనవరి 7 (ప్రజాజ్యోతి):

తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం వరంగల్ జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్ ను వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆవునూరి రామన్న ఆవిష్కరించారు. మంగళవారం నగరంలోని ఉర్సు శాలివాహన(కుమ్మర) సంఘం భవనంలో కుల సంఘం ప్రతినిధులతో కలిసి జిల్లా క్యాలెండర్ను ఘనంగా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రామన్న మాట్లాడుతూ కుమ్మరులు అన్ని రంగాల్లో ముందుండాలని, ముఖ్యంగా రాజకీయాలలో చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. కుమ్మరుల హక్కుల సాధనకై నిరంతరం పోరాటం చేస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్ర నాయకులు చందర్ రావు, ఆవునూరి ఆనందం, కల్వల వీరస్వామి, కొత్తపెల్లి రవీందర్, ఆవునూరి రాజు, రమేష్, సాంబయ్య, ముఖ్య నాయకులు ఆవునూరి సాంబమూర్తి, ఐలేశం, రాజశేఖర్, ఓరుగంటి కిరణ్, కందికొండ మోహన్, లింగయ్య, జిల్లా నాయకులు మల్లేశం, లింగమూర్తి, భాస్కర్, రమేష్ మరియు ఉర్సు సంఘం నాయకులు పాల్గొన్నారు.




## కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచిన కస్తూర్బా విద్యార్థులు

మహాముత్తారం, జనవరి 7. ప్రజాజ్యోతి

మండలంలోని కేజీబివి పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో కరాటే రంగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ లో ట్రోఫిని గెలుచుకున్నారు. పరకాల పట్టణంలో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో కేజిబివి పాఠశాల నుండి 22 విద్యార్థులు పాల్గొని 7 స్వర్ణం 6 వెండి కాంస్య పతకాలు సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థులను ఎస్ ఓ పుణ్యవతి మరియు ఇతర ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ రాజబాబు పి ఈ టి భారతి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## హసన్ పర్తి బాలికల పాఠశాలలో 'సంస్కార వికాస శిక్షణ' కార్యక్రమం

కజాంపురం దామోదర్ మోటివేషనల్ స్పీకర్




విద్యార్థులు తమ శక్తియుక్తిలను పూర్తిగా కేంద్రీకరిస్తే అద్భుతాలను సాధించగలరని సి.డబ్ల్యు.సి. సభ్యులు మోటివేషనల్ స్పీకర్ కజాంపురం దామోదర్ అన్నారు. హసన్ పర్తి బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటుచేసిన 'సంస్కార వికాస శిక్షణ' కార్యక్రమంలో ముఖ్య వక్తగా హాజరై ప్రసంగించారు. పేదరికంనుంచి వచ్చిన విద్యార్థులు ఏ విషయం లోనూ అలసత్వం వహించక జీవితం లో ఉన్నతంగా ఎదగాలనే దృఢ సంకల్పం కలిగివుంటూ, అందుకోసం మీకున్న శక్తియుక్తులను విద్యపై కేంద్రీకరిస్తే ఉన్నత ఫలితాలు పొందుతారని అన్నారు. మీరు జీవితంలో ఏస్థాయికి ఎదగాలో మీ చేతల్లో ఉంటుందని, మీ భవిష్యత్తుకు నిర్మాతలు మీరేనని గుర్తుంచుకోవాలని అన్నారు. లక్ష్యాలను మీరే నిర్దేశించుకుని అందుకనుగుణంగా ప్రణాళికలు చేసుకునే అలవాట్లను ఉన్నతీకరించుకోవడంవల్ల ఉన్నతంగా ఎదుగుతారని అన్నారు. కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, రిటైర్డ్ డి.ఎస్.పి. దామెరనర్సయ్య మాట్లాడుతూ ' సన్మార్గంలో పయనిస్తేనే విద్యార్థుల భవిష్యత్తు సక్రమంగా ఉంటుందని, అందుకు సమాజాన్ని ఉన్నత స్థాయికి తెచ్చిన పెద్దల జీవితచరిత్రలు చదవి స్ఫూర్తి పొందాలని అన్నారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యెన్నంశెట్టి జయమదేవి అధ్యక్షత వహించగా.. సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి తేరాల యుగంధర్, లక్ష్మీనారాయణ, గోపారాజు సారయ్య, పి.యి.టి శీలం పార్థసారథి ఉపాధ్యాయులు 240మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈజీఎస్ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని.. డీఆర్డీవో మేన శ్రీను

దామెర, జనవరి 7, ప్రజాజ్యోతి :



ఈజీఎస్ పథకం కింద అమలు చేస్తున్న పనులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డీఆర్డీవో మేన శ్రీను తెలిపారు. మంగళవారం మండలంలోని ముస్త్యాలపల్లిలో ఉపాధి హామీ పథకంలో భాగంగా అమలు చేస్తున్న భూమి చదును పనులను (ఎల్డీపీ) ఆయన పరిశీలించారు. ఆ తరువాత తక్కళ్లపహాడ్ లోని నర్సరీని పరిశీలించారు. అనంతరం ల్యాదెల్లలో ఏర్పాటు చేయనున్న స్కిల్ ట్రెయినింగ్ సెంటర్ కోసం వనరులను పరిశీలించారు. సింగరాజుపల్లిలో ఫామ్ పండ్ నిర్మాణ పనులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.శ్రీనివాస్ రెడ్డి, ఏపీవో పి.శారద, ఏపీఎం ఝాన్సీ, టీఏలు సురేందర్, ప్రిసిల్లా, జీపీ సెక్రటరీలు ధర్మారెడ్డి, రజిత, శివశంకర్ లు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన బిజెపి నాయకులు

ఆత్మకూరు, జనవరి 07, ప్రజాజ్యోతి:



మృతుల కుటుంబాలను బిజెపి నాయకులు పరామర్శించారు. పెంచికలపేట గ్రామానికి చెందిన జిల్లపెల్లి అచ్చాలు, లింగమడుగు పల్లి గ్రామానికి చెందిన వజ్ర రమ ఇటీవల అనారోగ్య సమస్యలతో మృతి చెందారు. విషయం తెలుసుకొని మంగళ వారం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి బిజెపి నాయకులు ఆర్థిక సహాయం అందించారు. బిజెపి రాష్ట్ర నాయకులు, పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు మృతుల కుటుంబాలను ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బలవంతుల రాజు, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, ఓబీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి, ఇల్లసరపు రత్నాకర్, అల్లి మహేందర్, లకిడే నాగరాజు, ముద్దేర గోపాల్, వేముల సురేష్, ఎర్రం రాంబాబు, వజ్ర రవికుమార్, కొలగాని సుధాకర్, కొలగాని రాజేందర్, మాదిరెడ్డి సురేందర్, బూరుగు రవి, బుల్లి కొండ నవీన్, భయగాని శివ, బురుగు కిషోర్, కొడగాని నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ ఎత్తుకెళ్లిన గుర్తు తెలియని వ్యక్తులు

ఆత్మకూరు, జనవరి 07, ప్రజాజ్యోతి:

వ్యవసాయ బావి వద్ద విద్యుత్ మోటార్ ను గురుతు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లిన సంఘటన ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అక్కంపేట గ్రామానికి చెందిన కడుదుల సంజీవులు సోమవారం పంట పొలానికి నీరు పెట్టి ఇంటికి వచ్చాడు. మంగళ వారం ఉదయం బావి వద్దకు వెళ్లి చేస్తే మోటారు కనిపించలేదు. గురుతు తెలియని వ్యక్తులు మోటారు ఎత్తుకెళ్లారు. అట్టి మోటార్ విలువ 40 వేలు ఉంటుంది. వెంటనే సంజీవులు పోలీసులకు ఫిర్యాదు చేసాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

## నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ లో బంగారు పథకాలు సాధించిన వ్యాయామ ఉపాధ్యాయురాలు

**మరిపెడ,జనవరి07(ప్రజాజ్యోతి)**

నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్-2025 క్రీడలలో భాగంగా రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు హైదరాబాదులోని గచ్చిబౌలిలో జనవరి 4,5 జరిగాయి.ఈ క్రీడల్లో పాల్గొన్న మరిపెడ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు జీజుల రాజకుమారి 100 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం పొంది బంగారు పతకం,లాంగ్ జంప్ లో ప్రథమ స్థానం పొంది బంగారు పతకం,ట్రిపుల్ జంప్ లో మూడవ స్థానం పొంది రజత పథకం మొత్తంగా మూడుపతకాలుసాధించడం జరిగింది.తదుపరి కేరళ రాష్ట్రం తిరుచూరు లోని గవర్నమెంట్ బాయ్స్ హైయర్ సెకండరీ స్కూల్,కున్నంకులం లో జనవరి 31నుండి ఫిబ్రవరి 3వరకు జరిగే నేషనల్ మీట్ కు అర్హత సాధించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినీ విద్యార్థుల సమక్షంలో



బొకే, శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ తదుపరి జరగబోయే నేషనల్ మీట్ లో కూడా గోల్డ్ మెడల్ సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో ఖేల్ ఉత్సవ్ క్రీడా పోటీలు

### క్రీడా పోటీలను ప్రారంభించిన శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు

**చిట్యాల( ప్రజా జ్యోతి ) జనవరి 7,** స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఏబీవీపీ ఆధ్వర్యంలో ఐదు మండలాల జోనల్ స్థాయి క్రీడా పోటీలను స్థానిక మండల కేంద్రంలోని హై స్కూల్ మైదానంలో మంగళవారం శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని గెలపోటములు సహజమని అన్నారు. విజయాలను సాధిస్తూ క్రీడల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా క్రమశిక్షణతో చదువుకొని తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధువంశీకృష్ణ క్రీడాకారులకు బహుమతిగా తెచ్చిన



టీషర్టులను ఎమ్మెల్యే చేతుల మీదుగా క్రీడాకారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముఖిరాల మధు వంశీకృష్ణ నాయకులు చిలకల రాయకములు గంగాధర్ రవి డబ్బేట అనిల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు

## ఆదివాసి ఉద్యమ యోధుడికి ఘన నివాళులు

**వెంకటాపురం,జనవరి 07 (ప్రజాజ్యోతి) :**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం మంగళవారం మండల కేంద్రంలోని ఆదివాసి సంక్షేమ పరిషత్ కార్యాలయంలో ఆ సంఘం ఆదివాసి నాయకుడు దివంగత నేత తాటి.సాంబశివరావు14వ వర్ధంతి సందర్భంగా ఆదివాసి నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు ఉయిక.శంకర్ మాట్లాడుతూ..ఆదివాసి సమాజం కోసం తన ఊపిరి ఉన్నంతవరకు నిరంతర పోరాటం చేసిన ఉద్యమ పోరాటయోధుడు సాంబశివరావు అని అన్నారు.ఆదివాసి సమాజం కోసం ఎంతో పాటుబడ్డారని,తన జీవితాన్ని సమాజ భవిష్యత్తు కోసం ఎనలేని ఉద్యమాలు చేసి అమరులయ్యారని గుర్తుచేశారు.ఆయన చేసిన ఉద్యమాలను ఈనాడు గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.అలాగే ఆదివాసి విద్యావంతులు పడుతున్నా సమస్య 3జీవోను చట్టం చెయ్యాలని,జనవరి 20న ఏటూరునాగారం ఐటీడీఏ ఆవరణలో



ధర్నా కార్యక్రమానికి ఆదివాసులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అలాగే ఆదివాసి గూడేల నుంచి మరో కొమరం భీం,బీర్సాముండా,లాంటి ఉద్యమ వీరులు ఉద్యమ బాట పట్టాల్సిన సమయం వచ్చిందని,ఆదివాసి విద్యావంతులు, యువత రానున్న రోజుల్లో మన చట్టాల కోసం జీవోల కోసం ఉద్యమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి శ్యామల.వెంకటేశ్వర్లు,పూనెం.అర్జున్, ఉయిక. సమ్మయ్య, ఉయిక. గోపి,ఉయిక.జగన్,చిక్కుడు. రజిని, పర్శిక. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలి

**వెంకటాపురం,జనవరి07 (ప్రజాజ్యోతి) :**

ములుగు జిల్లా,వెంకటాపురం మండల కేంద్రంలో మంగళవారం ఆదివాసి సంక్షేమ పరిషత్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది.ఈ సమావేశంలో ఏఎస్పీ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక.సతీష్ పాల్గొని మాట్లాడుతూ..ఏజెన్సీ ప్రాంత పరిధిలోని ఆదివాసులు నివసిస్తున్న రామచంద్రాపురం నుంచి ఏకన్నగూడెం వరకు రోడ్డు నిర్మాణ పనులు కొరకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిధులను కేటాయించిందని, గుత్తేదారు అలసత్వం వల్ల నేటికి పూర్తి కాలేదని అన్నారు.గత రెండు మూడు సంవత్సరాలుగా ఈ రోడ్డుపై రాకపోకలు సాగించటానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంకటాపురం మండల పరిధిలోని ఉద్యోగులు విధులకు వెళ్లే సమయంలో,విద్యార్థులు పాఠశాలకు,కళాశాలకు వెళ్లే సమయంలో ఇసుక లారీల వల్ల వచ్చే దుమ్ము,ధూళితో తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.జిల్లా ఆర్ %డ% బి అధికారులకు ఎన్ని దరఖాస్తులు పెట్టినా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.ఏకన్నగూడెం రాళ్లవాగు బ్రిడ్జితో పాటు రోడ్డు నిర్మాణ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు .లేనిపక్షంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల ఉపాధ్యక్షులు తాటి. రాంబాబు, తాటి. సరస్వతి, తాటి.అశోక్, కారం.శైలజ, బొగ్గుల. శిరీష, పూనేం. అర్జున్, రాజ్ కుమార్,లక్ష్మయ్య నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.



## బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

**మరిపెడ,జనవరి07(ప్రజాజ్యోతి)**



ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని మరిపెడ మండల బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. మరిపెడ మండల కేంద్రంలో బీసీ నాయకులు మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్ 29 శాతం నుంచి 42 శాతానికి పెంచాలని కోరారు.ఎన్నికల ముందు ప్రకటించిన బీసీ డిక్లరేషన్ తుచ తప్పకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం మరిపెడ తహసీల్దార్ సైదులుకు వినతి పత్రం అందజేశారు.కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు గంగాధర జనార్ధన్,మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు పులి శ్రీనివాస్,మరిపెడ మండల పట్టణ అధ్యక్షులు భూక్య లింగం నాయక్,మండల బిజెపి నాయకులు రేఖ అశోక్,వెన్ను సాగర్,జక్కుల నాగరాజుతదితరులు పాల్గొన్నారు

## గోశాల గోమాతలకు దాన బస్తాల వితరణ

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 07**



కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు గణపురం మండల కేంద్రంలోని బాలికల వసతి గృహంలో పనిచేస్తున్న దొడ్డిపాటి లావణ్య చంద్రశేఖర్, దంపతుల కుమారుడు హర్షవర్ధన్ జన్మదినాన్ని పురస్కరించుకొని దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. గోశాలకు దానా బస్తాలను అందజేసిన దొడ్డిపాటి లావణ్య చంద్రశేఖర్, దంపతులకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## చైనా మాంజా అమ్మినా, నిల్వ చేసినా జైలు శిక్ష

**టేకుమట్ల జనవరి 07 ప్రజాజ్యోతి న్యూస్**

పతంగులు ఎగురవేయడానికి ఎట్టి పరిస్థితుల్లో చైనామాంజా వాడొద్దని... దానిని అమ్మినా,నిల్వచేసినా, రవాణాచేసినా చట్ట ప్రకారంశిక్షలు తప్పవని టేకుమట్ల ఎస్ఐ గోగికారి ప్రసాద్ హెచ్చరించారు. మండలంలోని కిరాణా షాపులలో తనిఖీ చేసినారు.అనంతరం వారు మాట్లాడుతూ చైనీస్ మాంజా వాడకంవల్ల కలిగే అనర్థాలపై అందరూఅవగాహన కలిగిఉండాలన్నారు. కేంద్ర పర్యావరణ చట్టం(నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఉత్తర్వులు-2016) ప్రకారం చైనామాంజా వాడకాన్ని నిషేధించినట్లు తెలిపారు.చైనాత్రీ దారంఅమ్మకం గురించి వివరాలు తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్లు 040-23231440, 1800 4255 364కు తెలియజేయాలని కోరారు.ఎన్జీవోల సహకారంతో చైనా మాంజా అమ్మినా,నిలువ చేసినా,రవాణాచేసినా ఐదేళ్ల జైలుశిక్ష,లక్ష రూపాయల జరిమానా కట్టాలన్నారు.మాంజా వాడకంవల్ల మనుషు లకు,పక్షులకు హానిజరిగితే మూడేళ్ల నుంచి7ఏళ్లజైలుశిక్ష, రూ. 10వేల జరిమానా ఉంటుంద ని హెచ్చరించారు. వారి వెంట కానిస్టేబు ల్ మహేందర్ ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# ఓసి త్రీ లో భూ నిర్వాసిత రైతుల ఆందోళన

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 07**
పరిహారం ఇవ్వలేదని నిరసన రెండు గంటలపాటు నిలిచిపోయిన బ్లాస్టింగ్ తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ గణపురం మండలంలోని పరశురాంపల్లి సమీపంలోని ఓసి త్రీ ముందు భూనిర్వాసిత రైతులు మంగళవారం ఆందోళన చేపట్టారు. సుమారు 450 ఎకరాలకు సంబంధించిన పరిహారం అందలేదని రైతులు నిరసన వ్యక్తం చేస్తూ లారీలను అడ్డుకున్నారు. అదేవిధంగా పరిసర గ్రామాల ప్రజలు బ్లాస్టింగ్ శబ్దంతో పాటు దుమ్ము ధూళితో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు లారీలను అడ్డుకోవడంతో బ్లాస్టింగ్ ఆలస్యంగా సాయంత్రం 6 గంటలకు చేపట్టారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ప్రతిరోజు తాము ఆందోళన కార్యక్రమాన్ని చేపడతామని బాధిత రైతులు సింగరేణి అధికారులను హెచ్చరించారు.

# వాహనదారులు హెల్మెట్ ధరిస్తే ప్రాణ రక్షణపై అవగాహన

**ఎస్సై పవన్ కుమార్**
**పాలకుర్తి జనవరి07( ప్రజా జ్యోతి)**
వాహనదారులు ప్రయాణాలలో ప్రాణ రక్షణకు హెల్మెట్ ధరించాలని మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో మంగళవారం ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో వాహనదారులకు హెల్మెట్ పై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ" ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని తెలిపారు. హెల్మెట్ ధరించండి ప్రాణాలను కాపాడుకోవాలని,ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాజిరెడ్డి రాజ్ కుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# ఘనంగా కాంగ్రెస్ నాయకుడు నల్లగోని బాలకిషన్ గౌడ్ జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన పలువురు కాంగ్రెస్ నేతలు**
**బచ్చన్నపేట జనవరి 07(ప్రజాజ్యోతి):**
కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు నల్లగోని బాలకిషన్ గౌడ్. జన్మదిన వేడుకలు మంగళవారం బచ్చన్నపేట మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద మండల కాంగ్రెస్ పార్టీ, యువజన నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాలకిషన్ గౌడ్ తో కేక్ కట్ చేపించి , బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో అనునిత్యం ముందుండాలన్నారు. అనంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కోడూరి మహాత్మాచారి, పడమటి కేశవాపూర్ మాజీ సర్పంచ్ గిద్దెల రమేష్, నాయకులు నల్లగోని వేణు గౌడ్, ఎండి గౌస్, మోహన్ రెడ్డి, కంటెం కరుణాకర్, చెరుకూరి శ్రీనివాస్, జిల్లా సందీప్, కొండ హరికృష్ణ, గోలి బుచ్చిరాజు, మచ్చ సందీప్, దాచిపల్లి రాజయ్య, వెంకట్ రెడ్డి,బల్లెపు యాదగిరి, తమ్మడి మహేందర్, తేలుకంటి సాయి, కూరాకుల రవి, జంపయ్య, ఎండి యూసుఫ్, యాకూబ్ పాషా, జహంగీర్, షాబుద్దీన్, అల్వాల స్వామి, అల్వాల రమేష్, ఆల్వాల రాజు తదితరులు పాల్గొన్నారు.



# మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడిగా కడారి వెంకన్న పటేల్

**కొడకండ్ల / జనగామ, జనవరి 07 (ప్రజాజ్యోతి) :**



కొడకండ్ల మండల మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కడారి వెంకన్న పటేల్, ఉపాధ్యక్షుడిగా శీలం శ్రీహరి, సుంకరనేని శశి, తోట కరుణాకర్, ప్రధాన కార్యదర్శి గుట్టు వెంకన్న, ముత్యాల వెంకన్న, కార్యదర్శులుగా తులసి సోమరాములు, జక్కుల శేఖర్, మల్లు కుమారస్వామి, కార్యవర్గ సభ్యులుగా నేతి వెంకన్న, నేతి సమ్మయ్య, ఉల్లి పిచ్చయ్య, గట్టు యాదగిరి తదితరులను ఎన్నుకున్నారు.

# బిజెపి పార్టీ ఆఫీస్ పై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని ఖండిస్తున్నాం

**బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు గౌడ్**
**టేకుమట్ల జనవరి 07 ప్రజాజ్యోతి న్యూస్**



బిజెపి పార్టీ ఆఫీస్ పై కాంగ్రెస్ పార్టీ గుండాలు చేసిన దాడిని ఖండిస్తున్న టేకుమట్ల బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు గౌడ్. కాంగ్రెస్ పార్టీ ఆమలు కాని హామీలతో ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిరైతు బరోసా రైతుబంధు, వితంతుపింఛన్లు 4000వేలు, వికలాంగులకు 6వేలు, భూమిలేని నిరుపేదలకు 12000 వేలు,పేదలకు పక్కా గృహాలుఇస్తామని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవెర్చలేదు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు ప్రతిపక్ష పార్టీల ఆఫీసులపై దాడులు చేస్తున్నారు.బిజెపి పార్టీ తలుచుకుంటే గాంధీభవన్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసుల పునాదులు లేకుండా చేస్తామన్నారు. ఖబడ్దార్ కాంగ్రెస్ గుండాల్లారా బీజేపీ పార్టీ తలుచుకుంటే మీరు మీ పార్టీ నామరూపాలు లేకుండాచేస్తం ఖబడ్దార్ అని నాగరాజు గౌడ్ హెచ్చరించారు.

## నాయి బ్రాహ్మణ సంఘం

# నూతన కమిటీ ఎన్నిక

**దేవరుప్పుల జనవరి 7, (ప్రజాజ్యోతి):-**
దేవరుప్పుల నాయిబ్రాహ్మణ సేవా సంఘం మండల నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా ముత్యాల సత్తయ్య, ప్రధాన కార్యదర్శిగా మర్రిపెల్లి సైదులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అరిగేలా శ్రీరాములు మాట్లాడుతూ.. చేతి వృత్తిదారుల సంక్షేమానికి ప్రభుత్వం దోహదపడాలని, ఆర్థికంగా వెనుకబడిన నాయిబ్రాహ్మణకు ప్రత్యేక సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని కోరారు. రఘుపతి, వెంకటెష్ తదితరులున్నారు.

